పత్రికా ప్రకటన-1 దేవీపట్నం జూలై 26,2019.

ఆర్&ఆర్ కాలనీ గృహాల నిర్మాణాలు నాశిరకం ఇటుకలు వాడటం.నిర్మాణపనులు పలులోపాలు ఉన్నాయని వీటిని వెంటనే సంబందింత కాంట్రాక్టర్లు ద్వారా ఇంజనీర్లు సరిచేయించాలని లేని పక్షములో నిదులు చెల్లింపులు నిలుపుదల చేయడం జరుగుతుందని పునరావాస రీసెటిల్‌మెంటు ఇంచార్జ్ ప్రత్యేక కమీషనరు మరియు ఇరిగేషన్ కాడా రెగ్యులర్ కమీషనరు పి.ఎస్ రాఘువయ్య హెచ్చరించారు. శుక్రవారం ఆయన మండల పరిదిలోని కృష్ణునిపాలెం, పెదబీంపల్లి 2,3, ఇందకూను -1 ఆర&ఆర్ కాలనీ గృహాల నిర్మాణాల తీరును నిశితంగా పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదని, నాశిరకం ఇటుకలు సిమ్మెంటు పనుల నిర్వహణలో ప్రోపెనాల్టీ (వృత్తి ప్రమాణాలు) లేకుండా తాపీసనివారు గోడలు ఎగుడుదిగుడుగా కడుటున్నట్లు వారు గమనించారు. అలాగే శ్లాబులు కూడా చిన్నపాటి వర్షానికే లీక్‌లు రావడాన్ని గమనించి వెంటనే సరిచేయాలని ఆదేశించారు. కృష్ణునిపాలెంలో గిరిజనేతర నిర్వాసితులకు 1060 గృహాలు నిర్మాణాలను వారు పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అదనపు శాంక్షన్ రూ 50 ద్వారా కిచెన్ వరండాలు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మించాలని ఆదేశించారు. ఈ కాలనీ మోడల్ కాలనీగా అన్నిరకాల ఇమనీటీప్‌తో నిర్మించాలని ఆయన ఇంజనీర్లుకు సూచించారు. బర్లె గ్రౌండు నిర్మాణానికి స్దలాన్ని కేటాయించాలని స్దానిక ఆర్‌డిఓ బి శ్రీనివాసరావును ఆదేశించారు. ఇంజనీర్లు నిధులు చెల్లింపులలో జ్యాపాలు జరుగుతున్నాయని నిదులు వెంటనే చెల్లింపులు జరిపితే నిర్మాణాలు అదేరీతిలో వేగవంతం చేయగలమని వారు కమీషనరు దృష్టికి తెచ్చారు. అనంతరం పెద్దబీంపల్లి కాలని 2,3లు వారు పరిశీలించారు. ఈ నిర్మాణాలు నాశిరకంగా వున్నాయని అదేవిధంగా నివాసాలకు అనుగుణంగా గాలి వెలుతురు లేకుండా కిటికీలు, వెంటిలేటర్లు అమర్చారన్నారు.నిర్మాణాలలో పలులోపాలున్నాయని ఇటుకకు ఇటుకకు మధ్య సిమ్మెంటు మాల్ వేయకుండా పేర్చుకుంటూ వెళుతున్నారని వారు గమనించి సంబందిత ఇంజనీర్లుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. నిర్మాణాలు లో పూర్తిగా నాణ్యతా ప్రమాణాలకు త్రిలోదకాలు ఇచ్చినట్లు ఉన్నాయని పనులు నిర్వహణతీరుపై వారు అసంతృప్తిని వ్యక్తం చేసారు. ఆదేవిధంగా సిమ్మెంటు ఇటుకలలో నాణ్యతా ప్రమాణాలు లేవని కూరింగ్ చేయని ఇటుకలను తెచ్చి వాడుతున్నారని ఇటుకల నాణ్యతను మరొకసారి పరిశీలక పంపాలని ఆదేశించారు. ప్లాస్టింగ్ నిర్దేశిత ప్రమాణాలు ప్రకారం లేవని ప్లాసింగులలో గాలిబీటలు వస్తున్నాయని వారు గమనించి పూర్తిగా వీటిని సరిచేయాలని ఆదేశించారు. కాలనీలకు రోడ్లు డ్రయిన్లు, ఇతర ఎమినిటీస్ అన్ని ఉండేటట్లు నిర్మాణపనులు నాణ్యతాప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఇకపై నాణ్యతా ప్రమాణాలు త్రిలోదకాలు ఇస్తే ఆయపనులు నిర్వహించే కాంట్రాక్టర్ల జాబితాలను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. రివైజ్డు డిపిఆర్‌లు కూడా పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. నిర్వాసితుల కొరకు నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్సు, డిఆర్‌డిపోలు ఇతర కమ్యూనిటీ వసతులును వారు నిశితంగా పరిశీలించారు. అనంతరం ఇందుకూరు-1లో మొక్కలు నాటారు. అనంతరం మండల పరిధిలో గోదావరి నదీ వరదల మూలంగా ముంపు బాధితులకు ఏర్పాటు చేసిన తాత్కాలిక పునరావాస కేంద్రాలైన దేవీపట్నం శివాలయం, మండల తాహసిల్దారు, ఎంపిడిఓ కార్యాలయాలు, అలాగే దామనపల్లి, ముసురుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను వారు పరిశీలించి వసతుల కల్పనపై పలుసూచనలు ఆదేశాలు జారీచేసారు. కాఫరు డ్యామ్ మూలంగా ముంపు తీవ్రత ఎక్కువ రోజులు వుంటుందని వసతుల కల్పనపై మరింతగా దృష్టిసారించాలని ఆదేశించారు. కమ్యూనిటీ కిచెన్లు ఏర్పాటు చేయాలని, ప్రతి పునరావాస కేంద్రం వద్ద జనరేటర్లు ఏర్పాటు చేయాలని వారు సూచించారు. తాత్కాలిక పునరావాస 2

కేంద్రాలలో బాధితులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా సెక్టారు బృందాలు జాగ్రత్తలు మెళకువలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్&ఆర్ జాయింట్ డైరెక్టరు పి.వి రమణ, ఇఇ పరిపూర్ణాచారి పిఆర్ ఇఇ బాలాజీ, డిప్యూటీ కలెక్టరు విజయసాగర్ డిఇలు దుర్గా ప్రసాదు, సిహెచ్ వెంకటరావు, సెక్టారు అధికారులు వై లక్ష్మయ్యబాబు, వై సత్యనారాయణ, తాహసిల్దారు ఎస్కెఎం ఆలీ, ఆర్ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. లక్ష్మి కళ్యాణీ తదితరులు పాల్గొన్నారు. పోటోలు -8

పత్రికా ప్రకటన-2 రంపచోడవరం జూలై 26.2019.

పునరావాస కాలనీలు నిర్మాణాలలో పురోగతిని వేగవంతం చేయాలని ఆర్&ఆర్ ఇంచార్జ్ ప్రత్యేక కమీషనరు మరియు ఇరిగేషన్ కాడా కమీషనరు పి.ఎస్ రాఘవయ్య అదికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్దానిక ఐటిడిఎ సమావేశపు హాలులో ఆర్&ఆర్ కాలనీ నిర్మాణపనులు పురోగతి పై సమీక్షించారు.నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా కొరవడుతున్నాయని ఈ విధంగా నిర్మాణపనులు నిర్వహిస్తే బిల్లుఉ నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. ఫ్లోరింగ్ నిర్మాణపనులులోను నాణ్యతా ప్రమాణాలు ఏమాత్రం గేుత్తేదారులు పాటించడం లేదని ఆయా నిర్మాణపనులుపై ఇంజనర్లు పూర్తిగా దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. వారం వారం కాలనీ ఇంచార్జులు సందర్శించి నాణ్యతా ప్రమాణాలు పర్యవేక్షించాలని ఆదేశించారు. మత్స్యకారులు అపోహలు విడనాడాలని ప్రాజెక్టు నిర్మించనిన పిదప మత్స్యకారులు జీవన ప్రమాణాలు మెరగుపడే అవకాశాలు ఎక్కువగా వున్నాయన్నారు. నిర్మాణపనులులో నిర్లక్ష్యం వహిస్తే ఎంతమాత్రం సహించేదిలేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆర్డిఒ బి శ్రీనివాసరావు, జెడి పి.వి రమణ, ఇఇ పరిపూర్ణాచారీ. ఎస్డిసి విజయ సాగర్ ఎవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పోటోలు -4